ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 21.12.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు కువైట్ పర్యటనకు బయలుదేరి వెళతారు.

2. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఈరోజు 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి శాఖ నిర్మలా సీతారామన్ అధ్యక్షత వహించనున్నారు.

3. అగర్తాలలో ఈరోజు ఈశాన్య ప్రాంత మండలి 72వ సర్వసభ్య సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షత వహిస్తారు.

4. 2025 సీజన్ ఎండు కొబ్బరి కనీస మద్దతు ధర ను కేంద్ర క్యాబినెట్ పెంచింది.

MORN PM-KUWAIT VISIT

కువైట్ అమీర్ షేక్ మెషల్ అల్-అహ్మద్ అల్-జాబర్ అల్-సబాహ్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు కువైట్ పర్యటనకు బయలుదేరి వెళతా రు. ఈ పర్యటనలో ప్రధాన మంత్రి కువైట్ నాయకత్వంతో చర్చలు జరుపుతారు. ఈరోజు ఆయన ఒక కమ్యూనిటీ కార్యక్రమంలో పాల్గొని భారతీయ ప్రవాసులతో సంభాషించనున్నారు. లేబర్ క్యాంపును కూడా సందర్శిస్తారు. 26వ అరేబియా గల్ఫ్ కప్ ప్రారంభోత్సవానికి కువైట్ ఎమిర్ ప్రత్యేక అతిథిగా నరేంద్రమోదీ హాజరుకానున్నారు. రేపు, ప్రధానమంత్రికి బయాన్ ప్యాలెస్‌లో సంప్రదాయబద్ద స్వాగతం లభిస్తుంది. ఆ తర్వాత కువైట్ ఎమిర్, కువైట్ యువరాజుతో నరేంద్రమోదీ విడివిడిగా సమావేశాలు నిర్వహించనున్నారు.

కువైట్ ప్రధానమంత్రితో కూడా ప్రతినిధి స్థాయి చర్చలు జరుగుతాయి. 43 ఏళ్ల తర్వాత భారత ప్రధానమంత్రి ఈ గల్ఫ్ దేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. ప్రస్తుతం కువైట్ గల్ఫ్ కో -ఆపరేషన్ కౌన్సిల్‌కు అధ్యక్షత వహిస్తున్నందున , ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా విస్తృత మైన గల్ఫ్ ప్రాంతంతో భారతదేశ సంబంధాలను మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు.

NSD

GST MEETING-JAISALMER

రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఈరోజు 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశంలో వస్తు సేవల పన్నుకు సంబంధించిన కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. గోవా , హర్యానా, జమ్మూ కాశ్మీర్, మేఘాలయ, ఒడిశా ముఖ్యమంత్రులు, అరుణాచల్ ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులు , పలు రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశానికి అన్ని సన్నాహాలు జరుగుతున్నాయని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. కాగా, ఈ సందర్భంగా ఫుడ్ డెలివరీ సేవలు, ఆరోగ్య బీమా , అలాగే GST స్లాబ్‌లు, రేట్ల హేతుబద్ధీకరణకు సంబంధించిన మార్పులు, తదితర అంశాలను GST కౌన్సిల్ పరిశీలిస్తుందని భావిస్తున్నారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ రేట్లను తగ్గించడంపై కౌన్సిల్ చర్చించే అవకాశం ఉంది. ఖరీదైన చేతి వాచీలు, బూట్లు, దుస్తులపై పన్ను రేట్లను పెంచే అంశంపై కూడా కౌన్సిల్‌లో చర్చ జరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా , ఏవియేషన్ టర్బైన్ ఇంధనాన్ని GST పరిధిలోకి తీసుకురావడంపై కౌన్సిల్ చర్చించవచ్చు. సమావేశం ముగిసిన తర్వాత జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలపై ఆర్థిక మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు.

NSD

AMIT SHAH NEC:

త్రిపుర లోని అగర్తాలో ఈరోజు ఈశాన్య ప్రాంత మండలి NEC 72వ సర్వసభ్య సమావేశానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశంలో ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ సుఖంతా మజుందార్, ఈశాన్య ప్రాంత రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు పాల్గొంటున్నారు. కాగా, నిన్న ముందస్తు సర్వసభ్య సాంకేతిక సమావేశంలో NEC సమావేశం ప్రారంభమైంది. ఇలా ఉండగా, నిన్న సాయంత్రం అగర్తలా చేరుకున్న జ్యోతిరాదిత్య సింధియా విలేకరులతో మాట్లాడుతూ... ఈశాన్య ప్రాంతాల సత్వర అభివృద్ధికి NEC సమావేశం పునాది వేస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఊహించిన వేగవంతమైనపనుల అభివృద్ధిని ఈశాన్య ప్రాంతం దోహదపడుతుందని వివరించారు. ఈ సమావేశంలో గత ఏడాది కార్యకలాపాలను సమీక్షించారు. ఈశాన్య ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చనున్నట్లు జ్యోయోతిరాదిత్య సింధియా చెప్పారు.

NSD

EVE RIJIJU SESSION

పార్లమెంట్ శీతాకాల సమావేశా లు నిన్న నిరవధికంగా వాయిదా పడ్డాయి. లోక్‌సభ లో 54 శాతం, రాజ్యసభలో 40 శాతం ఉత్పాదకతను నమోదు చే శాయి. నిన్న న్యూఢిల్లీలో ఉభయ సభల సమావేశాలు ముగిసిన అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ, ఉభయ సభల ఉత్పాదకత తక్కువగా ఉందని, ప్రతి ఒక్కరూ దాని గురించి ఆలోచించాలని కోరారు. ప్రతిపక్ష ఎంపీలు సృష్టించిన గందరగోళం వల్ల ఉభయ సభల ఉత్పాదకత దెబ్బతిన్నదని అన్నారు. ఈ సెషన్ లో లోక్‌సభ 20సార్లు, రాజ్యసభ 19 సార్లు సమావేశం అయ్యాయన్నారు. పార్లమెంట్ హౌస్‌లో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడిన ఘటనను మంత్రి ఖండించారు. ఈ సమావేశంలో నాలుగు బిల్లులను లోక్‌సభ ఆమోదించగా , మూడు బిల్లులను రాజ్యసభ ఆమోదించిం దని మంత్రి తెలిపారు. ఈ సెషన్‌లో భారతీయ

వాయుయాన్ విధేయక్ 2024ను ఉభయ సభలు ఆమోదించాయని ఆయన చెప్పారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏడాది పొడవునా జరుపుకుంటున్న వేడుకల్లో భాగంగా లోక్‌సభ , రాజ్యసభల్లో ప్రత్యేక చర్చ నిర్వహించామని రిజిజు తెలిపారు.

NSD

PRESIDENT-AT HOME

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న సాయంత్రం సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ప్రత్యేక "ఎట్ హోమ్ " కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌లో రాష్ట్రపతి శీతాకాల విడిది సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమైన రాజకీయ , న్యాయ రంగ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే , తదితరులు హాజరయ్యారు. పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి దక్షిణాది విడిది ఈరోజుతో ముగుస్తుంది.

NSD

VP-CHANDIGARH

ఈరోజు చండీగఢ్‌లో పంజాబ్ విశ్వవిద్యాలయం 5వ గ్లోబల్ పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ప్రారంభించనున్నారు. ఉప రాష్ట్రపతి విశ్వవిద్యాలయానికి వైస్-ఛాన్సలర్ కూడా వ్యవహరిస్తున్నారు. జగదీప్ ధన్కడ్ ఈరోజు చండీగఢ్‌లో ఒక రోజు పర్యటన చేపడతారు.

NSD

MORN CABINET

2025 సీజన్ ఎండు కొబ్బరి కనీస మద్దతు ధర (MSP)ని ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పెంచింది. కేంద్ర కేబినెట్ సమావేశం అనంతరం కేంద్ర సమాచార , ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ , రైతుల సంక్షేమం కోసం ఎన్డీయే ప్రభుత్వం వరుస నిర్ణయాలు తీసుకుందని అన్నారు. రైతుల జీవితాలను మెరుగుపరిచేందుకు ఎన్డిఎ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు ఇది అద్దం పడుతుందన్నారు. ఎండు కొబ్బరి సరసమైన సగటు నాణ్యత రకానికి ఎంఎస్పి క్వింటాల్‌కు 11 వేల 582 రూపాయలుగా నిర్ధారించగా, గుండు ఎండుకొబ్బరి క్వింటాల్‌కు 12 వేల 100 రూపాయలుగా నిర్ణయించినట్లు వైష్ణవ్ చెప్పారు. ఈ నిర్ణయం వల్ల 855 కోట్ల రూపాయల ఆర్థిక ప్రభావం పడుతుందని ఆయన తెలిపారు. ఇది 2024 సీజన్‌లో మిల్లింగ్ ఎండు కొబ్బరి ఎంఎస్పి కంటే 422 రూపాయలు ఎక్కువగా ఉందని, 2024 సీజన్‌తో పోల్చితే గుండు ఎండు కొబ్బరి 100 రూపాయలు పెరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు.

NSD

GERMANY-KILLED

జర్మనీలో మాగ్డెబర్గ్ నగరంలోని క్రిస్మస్ మార్కెట్లో ఒక కారు కిక్కిరిసి ఉన్న ప్రజల్లోకి దూసుకెళ్లడంతో ఇద్దరు చనిపోయారు. 60 మంది గాయపడ్డారు. ఇది ఉద్దేశ్యపూర్వక దాడిగా భావిస్తున్నట్లు ప్రాంతీయ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. కారు డ్రైవర్ ను అరెస్ట్ చేసినట్లు జర్మనీ అధికారిక రేడియో తెలిపింది. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ ప్రగాఢ సంతాపం తెలిపారు.

NSD

GOVT-ADB

కేంద్ర ప్రభుత్వం, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB)లు 350 మిలియన్ డాలర్ల విధాన ఆధారిత రుణ ఒప్పందంపై నిన్న సంతకం చేశాయి. ఈ రుణం స్ట్రెంథనింగ్ మల్టీమోడల్ , ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ ఎకోసిస్టమ్ (SMILE) కార్యక్రమంలో రెండవ ఉప కార్యక్రమ భాగంగా ఉంది. ఇది దేశంలోని లాజిస్టిక్స్ రంగంలో ప్రభుత్వం విస్తృత సంస్కరణలను చేపట్టే కార్యక్రమం.

ఈ రుణ ఒప్పందంపై ఆర్థిక వ్యవహారాల శాఖ , పరిశ్రమల ప్రోత్సాహం , అంతర్గత వాణిజ్య విభాగం, ADB లు సంతకం చేశాయి.

NSD

U-19 WOMEN'S ASIA CUP

రేపు మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగే అండర్-19 మహిళల టీ20 ఆసియా కప్ ఫైనల్లో బంగ్లాదేశ్‌తో భారత్ ఆడుతుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. నిన్న జరిగిన సూపర్ 4 మ్యాచ్‌లో భారత్ నాలుగు వికెట్ల తేడాతో శ్రీలంకను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. 99 పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు కేవలం 14.5 ఓవర్లలోనే ఛేదించింది. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. మరో సూపర్ 4 మ్యాచ్‌లో బంగ్లాదేశ్ తొమ్మిది వికెట్ల తేడాతో నేపాల్‌ను ఓడించింది.

NSD

RS-HANDLOOM

చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరంగా మద్దతు ఇస్తున్నట్లు, చేనేత కార్మికుల సంక్షేమాన్ని కాపాడుతున్నట్లు కేంద్రం తెలిపింది. రాజ్యసభలో నిన్న కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరిటా ఒక ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానమిస్తూ జాతీయ చేనేత అబివృద్ధి కార్యకమాన్ని, ముడి వస్తు సరఫరా పథకాన్ని తమ మంత్రిత్వశాఖ అమలు చేస్తోందని చెప్పారు. ఆధునిక మగ్గాలు, వాటి విడి భాగాలు, సౌరశక్తి యూనిట్లు సమకూర్చుకోవడానికి, షెడ్లు వేసుకోవడానికి, ఇతర అవసరాలకు గాను అర్హులైన చేనేత ఏజెన్సీలు, నేతన్నలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ లలో చేనేత ఉత్పత్తులకు మార్కెట్ మద్దతు, సాంకేతిక ఉమ్మడి మౌలిక సదుపాయలు కల్పిస్తున్నట్లు కూడా మార్గరీటా చెప్పారు.

NSD

SWATI MP-I 21.12.2024

MORN PM-KUWAIT VISIT

Prime Minister Narendra Modi will embark on a two-day visit to Kuwait beginning today at the invitation of Amir of Kuwait, Sheikh Meshal Al-Ahmad Al-Jaber Al-Sabah. During the visit, the Prime Minister will hold discussions with the leadership of Kuwait. Today, Mr Modi will interact with the Indian diaspora at a community event and also visit a labour camp. He will also attend the opening ceremony of the 26th Arabian Gulf Cup as a special guest of the Emir of Kuwait. Tomorrow, Prime Minister Modi will be accorded a ceremonial guard of honour at the Bayan Palace following which he will be holding separate meetings with the Emir of Kuwait and the crown Prince of Kuwait. There will be delegation-level talks with the Prime Minister of Kuwait as well. This will be the first visit of an Indian Prime Minister to the Gulf nation in 43 years. As Kuwait currently chairs the Gulf Cooperation Council, the visit is expected to strengthen not only bilateral relations but also enhance India's ties with the broader Gulf region.

<><><>VINOD KUMAR/DUBAI/MAIL/CB/SUPARNA/0355 HRS

SWATI::AARTI MP-I 21.12.2024

GST MEETING-JAISALMER

Union Finance Minister Nirmala Sitharaman will chair the 55th GST Council meeting at Jaisalmer in Rajasthan today. The discussions at the meeting will focus on key issues related to goods and services tax. Chief Ministers of Goa, Haryana, Jammu and Kashmir, Meghalaya and Odisha, Deputy Chief Ministers of Arunachal Pradesh, Bihar, Madhya Pradesh, Rajasthan and Telangana and Finance Ministers of several States and Union Territories will take part in the meeting. Our correspondent reports all preparations are in place for the meeting:

V/C- JITENDRA

The GST council is expected to deliberate taxability issues concerning food delivery services and health insurance, as well as potential changes to GST slabs and rate rationalisation. The Council is expected to discuss reducing the GST rates on life and health insurance premiums. The council is also likely to hold discussion on the issue of raising tax rates on high-end wrist

<u>watches, shoes and apparel. Besides, the council may deliberate on bringing aviation turbine fuel under GST . The Finance Minister will hold a press conference regarding the decisions of the GST Council following the conclusion of the meeting. The GST Council meeting is being held in Jaisalmer, famously known as the Golden City, for the first time. The entire city has been beautifully decorated for the event. Jitendra Dwivedi, Akashwani News, Jaipur. <><><></u>

JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/0545 HRS

SWATI MP-I 21.12.2024

SHAH-NEC PLENARY SESSION

Union Home Minister Amit Shah will chair the 72nd plenary meeting of the North East Council (NEC) at Agartala in Tripura today. The plenary session will also be attended Union Minister for Development of North Eastern Region, Jyotiraditya Scindia, along with Union Minister of State for Development of North Eastern Region Dr. Sukanta Majumdar. Governors and Chief Ministers from all North Eastern States will be present at the meeting. The NEC meeting began yesterday with the opening of a pre-plenary technical session. Upon arriving in Agartala last evening, Mr. Jyotiraditya Scindia told reporters that the NEC meeting will lay a new foundation for the rapid growth of the North East region. He emphasized that, in the near future, the region will experience fast-paced development, a vision set by Prime Minister Narendra Modi. The Minister explained that the plenary session will focus on the NEC's activities over the past year and address the aspirations of the states in the region. He also mentioned that the Union Home Minister would chair a banking summit aimed at revitalizing the economy in the North East. The summit will see the participation of the heads of all government undertakings and private banks. Additionally, a thorough analysis will be conducted on the record number of bank branches in the region.

CB/KUNAL SHINDE/AGARTALA/0522
SWATI::AARTI MP-I 21.12.2024

PRESIDENT-AT HOME

President Droupadi Murmu hosted a special “At Home” event at

Rashtrapati Nilayam in Secunderabad last evening. The event, which marked the President's winter sojourn in Hyderabad, saw significant political and judicial personalities from the state and beyond. Telangana Governor Jishnu Dev Varma, Haryana Governor Bandaru Dattatreya and Telangana Chief Minister A. Revanth Reddy attended the event. Besides, Legislative Council Chairman Gutta Sukender Reddy and the Chief Justice of the Telangana High Court and Justice Alok Aradhe added to the event's grandeur. Several state ministers, elected representatives, and senior officials were also present. The President's Southern Sojourn will come to an end today.

M S LAKSHMI, HYDERABAD, MAIL, 0607 HRS

SWATI MP-I 21.12.2024

VP-CHANDIGARH

Vice-President Jagdeep Dhankhar will inaugurate the 5th Global Alumni Meet of Panjab University in Chandigarh today. The Vice-President is also the Vice-Chancellor of the university. Mr Dhankhar will be on a day-long visit to Chandigarh today.

<><><>**PRIYA/0604 HRS**

SWATI MP-I 21.12.2024
MORN CABINET

The Cabinet Committee on Economic Affairs has approved Minimum Support Price (MSP) for Copra for 2025 season. Briefing media in New Delhi last evening after the Union Cabinet meeting, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the NDA government has taken a series of decisions for the welfare of farmers. He said, it is a reflection of the NDA government's commitment towards improving the lives of farmers. Mr Vaishnaw said, that MSP for Fair Average Quality of milling copra has been fixed at 11 thousand 582 rupees per quintal and for ball copra at 12 thousand 100 rupees per quintal. He added that the financial implication for this decision would be worth 855 crore rupees. The Union Minister said that the MSP of milling copra is 422 rupees more than the MSP in the 2024 season, while it is 100 rupees more for ball copra in comparison to the 2024 season.

Mr Vaishnaw said, National Agricultural Cooperative Marketing

Federation of India Ltd (NAFED) and National Cooperative Consumers' Federation (NCCF) will be the central nodal agencies for procurement of copra under Price Support Scheme. The Minister said, the state governments will play a big role in it, so the procurement will be made with the cooperation of the state government corporations. He also informed that Karnataka has the highest share in production of Copra with 32.7 percent, followed by Tamil Nadu with 25.7 percent share in production. <><><>**CB/ANAND/SUPARNA/0411**

SWATI MP-II 21.12.2024

GERMANY-KILLED

In Germany, at least two persons were killed and over 60 others were injured after a driver of a car plowed into a large crowd of people at a Christmas market in the city of Magdeburg. A spokesperson for the regional government has described the incident as an attack. According to German public broadcaster, the suspected driver of the car has been arrested. Authorities said, 15 people received serious injuries. German Chancellor Olaf Scholz said that his thoughts are with the victims and their loved ones.

<><><>**SN DAS/VARIOUS SOURCES/0437 HRS**

SWATI MP-I 21.12.2024

GOVT-ADB

The Centre and the Asian Development Bank (ADB) has signed a 350 million dollar policy-based loan agreement. This loan is part of the second subprogram of the Strengthening Multimodal and Integrated Logistics Ecosystem (SMILE) program. The program the government in undertaking wide-ranging reforms in the country's logistics sector. It includes two subprograms aimed at boosting manufacturing and improving supply chain resilience. The loan agreement was signed yesterday by the Department of Economic Affairs, the Department for Promotion of Industry and Internal Trade, and the ADB. The Commerce and Industry Ministry in a statement said development of India's logistics sector is vital to enhancing the competitiveness of its manufacturing sector. The Ministry also stated that the collaboration between India and ADB reflects a shared commitment to fostering growth and innovation in the logistics sector, supporting India's broader economic development goals.

<><><> ANAND/0420 HRS

SWATI MP-II 21.12.2024

U-19 WOMEN'S ASIA CUP

In Women's Cricket, India will lock horns with Bangladesh in the final of the Under-19 Women's T20 Asia Cup at Kuala Lumpur in Malaysia tomorrow. The match is schedule to begin at 7 am Indian Standard Time.

India secured spot in the final by defeating Sri Lanka by four wickets in a Super 4 match yesterday. The Indian team chased down a target of 99 runs in just 14.5 overs. Earlier, put into bat, Sri Lanka scored 98 runs for the loss of nine wickets in their 20 overs. In the other Super 4 match, Bangladesh beat Nepal by nine wickets.

MAYUR/CB/TRIPTI/0638

PARAS : MEENU EPP 20.12.2024

RS-HANDLOOM

The Centre today said that it is providing end to end support for development of the handloom sector and ensuring welfare of handloom weavers and workers. In a written reply to a question, in Rajya Sabha, Minister of State for Textiles Pabitra Margherita informed that the Ministry of Textiles is implementing National Handloom Development Programme and Raw Material Supply Scheme. The Minister further added that financial assistance is being provided to eligible handloom agencies and weavers for procurement of upgraded looms & accessories, solar lighting units, construction of workshed, product and design development. Mr. Margherita said that technical and common infrastructure, marketing support for handloom products in domestic and overseas markets, concessional loans under weavers' MUDRA scheme and social security assistance are being provided. The Minister added that under the Raw Material Supply Scheme, the Ministry provides transport subsidy for transportation of yarn to the doorstep of the beneficiaries. He also added a 15 percent price subsidy on Cotton Hank yarn, Domestic Silk, Woollen, Linen yarn and blended yarn of natural fibres being provided to the beneficiaries.

<><><> Parliament Team/1702 HRS